సమస్యల పరిష్కారానికి కృషి

దుండిగల్, జూన్ 28: సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నట్లు గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్(129) కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అన్నారు. డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో శుక్రవారం ఆయన సమస్యలపై పర్యటించారు. ఈ సందర్భంగా సంజయ్‌గాంధీనగర్‌లో నెలకొన్న భూగర్భడ్రైనేజీ సమస్యను తెలుసుకున్న ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

లిఫ్ట్ గుంతలో పడి కార్మికుడి మృతి

రమాదిపటేల్(ఫైల్)

కుత్బుల్లాపూర్,జూన్ 28 : లిఫ్ట్‌గుంతలో పడి ఓ కార్మికుడు మృతి చెందిన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ సురేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఛత్తీష్‌గఢ్ ప్రాంతానికి చెందిన రమాదిపటేల్(30) పని కోసం ఇటీవల నగరానికి వచ్చాడు. జీడిమెట్ల డివిజన్ గ్రీన్‌పార్క్‌లో బహుళ అంతస్తు నిర్మాణ దశలో ఉన్న భవనంలో కూలీ పనులు చేస్తున్నాడు. రాత్రి అక్కడే ఉంటూ ఉదయం పనులు చేసుకునేలా ఒప్పందం కుదుర్చుకున్నాడు. భవనం లిఫ్ట్ గుంతలో నీరు చేరింది. అయితే గురువారం రాత్రి మద్యం సేవించిన రమాదిపటేల్ భవనం లిఫ్ట్ గుంతలో పడ్డాడు. తోటి కార్మికులు ఉదయం లేచి చూసేసరికి గుంతలో శవమై ఉన్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీ కొని పారిశుధ్య కార్మికుడికి తీవ్రగాయాలు

జీడిమెట్ల, జూన్ 28:అతి వేగంతో దూసుకువచ్చిన ఓ కారు పారిశుధ్య కార్మికుడిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గాజులరామారం సర్కిల్‌లో పారిశుధ్య విభాగంలో కార్మికుడిగా విధులు నిర్వహిస్తు అల్వాల్‌లో నివాసం ఉంటున్న శాంతారావు (39) రోజు మాదిరిగానే చింతల్ ప్రధాన రహదారిలోని గణేష్ నగర్ లో ఓ బైక్ షోరూం ఎదురుగా చెత్త సేకరిస్తున్నాడు. ఈ క్రమంలో ఐడీపీఎల్ నుంచి చింతల్ వైపుకు క్యాబ్ కారు వేగంగా వచ్చిన డ్రైవర్ బి.నాగాంజనేయ పారిశుధ్య కార్మికుడు శాంతారావును ఢీకొట్టాడు. ఈ ఘటనలో శాంతారావుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం ఎర్రగడ్డలోని ఈఎస్ఐ ఆసుపత్రికి తరలించారు. కారణమైన డ్రైవర్‌ను జీడిమెట్ల పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి అదృశ్యం

పెద్దబ్బాయి(ఫైల్)

కుత్బుల్లాపూర్, జూన్ 28: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జీడిమెట్ల డివిజన్ వెన్నెలగడ్డ ప్రాంతాకి చెందిన బండారు లక్ష్మీస్వామి దంపతుల కొడుకు పెద్దబ్బాయి(26) గతంలో మ్యాక్స్‌లో పని చేసి మానేసి ఇంట్లోనే ఉంటున్నాడు. గురువారం స్నేహితుడి ఇం టికి వెళ్తున్నాని చెప్పి వెళ్లి తిరిగి రాలే దు. కుటుంబసభ్యులు బంధువులు, స్నేహితులను ఆరా తీశారు. ఫలితం లేకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 28: ఓయూ పరిధిలోని బ్యాచ్‌లర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సు పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఈకోర్సు మూడో సెమిస్టర్ మెయిన్, మొదటి సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్, రెండో సెమిస్టర్ సప్లమెంటరీ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని, మెమోలను మూడు వారాల తర్వాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. రీవాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి, వచ్చేనెల4లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని,వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- డ్రైనేజీ పనుల్లో తీవ్ర జాప్యం
- తాగునీటి సమస్యలు పరిష్కరించాలి
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీలో డ్రైనేజీ పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, అధికారులు

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 28: కేపీహెచ్‌బీ కాలనీలో మొదలు పెట్టిన(శంకుస్థాపన) చేసిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీలో పలు ప్రాంతాల్లో అసంపూర్తి పనులను పరిశీలించి.. పనులను పూర్తి చేయడంలో అవాంతరాలపై ఆరా తీశారు. అనంతరం వార్డు కార్యాలయంలో అధికారులు, వెల్ఫేర్ అసోసియేషన్ నేతలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అభివృద్ధి పనులపై చర్చించి.. వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు, ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాలనీలోని శ్రీలాపార్కు నుంచి ముళ్ల కత్వ చెరువు వరకు చేపట్టిన డ్రైనేజీ పనుల్లో తీవ్రమైన జాప్యం జరుగుతుందని, ఈ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. నెక్సెస్ మాల్ చౌరస్తా నుంచి కాలనీ 7వ ఫేజ్ వరకు సర్వీస్ రోడ్డు పనులు మధ్యలో ఆపడంపై మండిపడ్డారు. కల్వరీ టెంపుల్ రోడ్డులో డ్రైనేజీ పైప్‌లైన్ పనుల్లో అడ్డంకులు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ముందుగా రోడ్డును దాటేలా పైప్‌లైన్ పనులను చేయాలన్నారు. డ్రైనేజీ పనులు ఆలస్యం కావడంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ పనులన్నీ పూర్తైతే డ్రైనేజీ సమస్యలన్నీ తీరుతాయన్నారు.

సమస్యలపై వెంటనే స్పందించండి...

కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించాలని, కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. కాలనీల్లోని పార్కుల నిర్వహణ బాగలేదని, విద్యుత్ వీధిదీపాలు వెలగడం లేదని, కుక్కల బెడద, దోమల దండయాత్రతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని, పేదలకు 20 వేల లీటర్లు తాగునీటిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, సాంకేతిక కారణాలు చూపుతు పేదల వద్ద నీటి బిల్లులు వసూలు చేయొద్దని కోరారు. కాలనీల్లో ప్రజా సమస్యలను పరిష్కరించేందు కావాల్సిన నిధులను జిల్లా మంత్రుల వద్దకు వెళ్లి తీసుకొస్తానని, కాలనీల వారీగా ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఆయా విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పెండింగ్ పనులన్ని పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, డీసీ రమేశ్, ఈఈ సత్యనారాయణ, డీఈ ఆనంద్, ఏఈ సాయిప్రసాద్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ మల్లేశ్వర్, ఏఎంహెచ్‌వో సాల్మాన్‌రాజ్, జలమండలి జీఎం ప్రభాకర్‌రావు, డీజీఎం శంషీర్, మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, వివిధ విభాగాల అధికారులు, ఆయా కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు ఉన్నారు.

డ్రైనేజీ పనులు వేగంగా పూర్తి చేయాలి

భూగర్భ డ్రైనేజీ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్‌లోని రంగదాముని చెరువ వద్ద భూగర్భ డ్రైనేజీ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...చెరువు సమీపంలో డ్రైనేజీ ఔట్‌లేట్ పూర్తిగా దెబ్బతినడంలో మురుగునీరు ఓవర్‌ఫ్లో అవుతుందని, తద్వారా బాలాజీనగర్, వివేక్‌నగర్ పరిసర ప్రాంతాలలో డ్రైనేజీ మురుగునీటి సమస్యలు వస్తున్నాయన్నారు. ఈ సమస్యలను పరిష్కరించే దిశగా భారీ సామర్థ్యం కలిగిన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను చేపట్టామని, ఈ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ పనులు పూర్తైతే బాలాజీనగర్ పరిసర ప్రాంతాల్లో రోడ్డుపై నిలిచిన వరద నీరు నేరుగా పైప్‌లైన్ ద్వారా చెరువు నాలాలో కలుస్తుందని, అపార్ట్‌మెంట్ సెల్లార్‌లలోకి వరదనీరు రాకుండా ఉంటుందన్నారు. చెరువు సందరీకణ పనులు పూర్తిచేసేలా పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, డీఈ ఆనంద్, ఏజీఎం రషీద్, నేతలు ప్రభాకర్‌గౌడ్, జిమ్ గోపాల్, శీలం రమేశ్, సుశీల్ తదితరులు ఉన్నారు.

డ్రైనేజీ నిర్మాణంతో ముంపు సమస్య పరిష్కారం

ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఇండియన్ బ్యాంక్ నుంచి ఎల్లమ్మ చెరువు సర్‌ప్లస్ నాలాకు రూ.2కోట్ల వ్యయంతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉషాముళ్ల పూడి ప్రధాన రహదారిలో శుభోదయ కాలనీ వద్ద రహదారిపై నిలుస్తున్న వరద నీటితో పరిసర నివాసాలు ముంపునకు గురయ్యాయన్నారు. అంతర్గత డ్రైనేజీ నిర్మాణంతో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రహదారిపై నిలిచే నీరు నేరుగా ఎల్లమ్మ చెరువు సర్‌ప్లస్ నాలాలో చేరుతుందన్నారు. పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేసి నూతన వ్యవస్థను అందుబాటులోకి తేవాలని అధికారులకు కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ సూచించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, నజీర్, మోజెస్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. *– మియాపూర్, జూన్ 28*

కోలాహలంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 28 : కేపీహెచ్‌బీ కాలనీలోని శ్రీపద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ ఏకత్రింశతి తమ(31) వార్షిక బ్రహ్మోత్సవాలు కోలాహలంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తరనామార్చన, పద్మావతి అమ్మ వారికి పద్మపుష్పములచే సహస్ర నామార్చన, ఆండాళ్ అమ్మవారికి పంచామృతాభిషేకం, హోమం తదితర పూజలు చేశారు. సకల సంపదలకు అష్టైశ్వర్య ప్రాప్తికై మహాలక్ష్మీ హోమం, సామూహిక లక్ష పుష్పార్చన, కల్పవృక్ష వాహనంపై ఊరేగింపు పూజలు జరిగాయి. శనివారం ప్రత్యేక పూజలతోపాటు సర్వదోష నివారణ యాగము, సామూహిక శ్రీరమాసహిత సత్యనారాయణ వ్రతము, హనుమ్వాహన వాహనముపై ఊరేగింపు పూజలు ఉంటాయని, భక్తులు వేడుకల్లో పాల్గొని స్వామివారి కృపకుపాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సామూహిక కుంకుమార్చన పూజలో భక్తులు

తెలంగాణ ముద్దు బిడ్డ పీవీ

- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- ఘనంగా పీవీ జయంతి


పీవీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, బీఆర్ఎస్ శ్రేణులు

మియాపూర్/కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 28: భారత దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ప్రధాని పదవిని అలంకరించిన తొలి దక్షిణ ప్రాంత వ్యక్తి తెలంగాణ ముద్దు బిడ్డ పీవీ సేవలను దేశం ఎన్నటికీ మరువబోదని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీఅన్నారు. గొప్ప రాజనీతిజ్ఞుడిగా బహుభాషా కోవిదుడిగా యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుజ జయంతి ని పురస్కరించుకుని వివేకానందనగర్‌లోని తన నివాసంలో మాజీ కార్పొరేటర్ రంగారావు సహ పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పీవీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలకు ఊతమిచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిన సమర్థ పాలకుడు పీవీ యన్నారు. ఎమ్మెల్యే నుంచి దేశ ప్రధాని వరకు ఎదిగిన ఆయన ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు శ్రీనివాస్‌యాదవ్, శర్మ , కాశీనాథ్, రాజేందర్, చంద్రమోహన్, రాము, మల్లయ్య, రజనీకాంత్, శివ, రవి, జగన్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

పీవీని స్ఫూర్తిగా తీసుకోవాలి

కేపీహెచ్‌బీ కాలనీ : అపర చాణక్యుడు పీవీ నర్సింహారావుయని, ఆ మహనీయుని సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దివంగత ప్రధాని పీవీ నర్సింహారావు జయంతి సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీవీ నర్సింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రవీణ్‌కుమార్, రజితమ్మ, జోజమ్మ, సంజీవరావు, మేకలమైకల్, రేష్మ, నాగమణి, అరవింద్‌రెడ్డి, ఫణీంద్రకుమార్, బాబ్జికుమార్, నాగమల్లేశ్వర్‌రావు, లుంగీరాజు, రాజు, శేషగిరిరావు, సూరిబాబు, కొమ్ము బాబు తదితరులు ఉన్నారు.

విద్యార్థిని చదువుకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

హఫీజ్‌పేట్ డివిజన్ హుడా కాలనీకి చెందిన లత కుమార్తె ధరణి అనే విద్యార్థిని పదవ తరగతి చదివేందుకు పాఠశాల ఫీజు నిమిత్తం ఎమ్మెల్యే గాంధీ తన సొంత నిధుల నుంచి రూ.20వేల ఆర్థిక సాయాన్ని శుక్రవారం తన నివాసంలో విద్యార్థిని తల్లికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థుల చదువు కోసం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, పేదరికంతో ఏ ఒక్కరూ చదువుకు దూరం కావొద్దన్నదే తన లక్ష్యమన్నారు. దాతల సాయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మిద్దెల మల్లారెడ్డి పాల్గొన్నారు. *– మియాపూర్, జూన్ 28*

ప్రేమ్‌నగర్‌లో తాగునీటి కటకట..

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు

కొండాపూర్, జూన్ 28 : తాగేందుకు గుక్కెడు నీరు దొరకక కొండాపూర్ డివిజన్ ప్రేమ్‌నగర్ కాలనీ వాసులు అల్లాడుతున్నారు. రోజు తప్పి రోజు వచ్చే తాగునీటి సరఫరా రెండు రోజులకోసారి వదులుతున్నప్పటికీ వచ్చిన నీటితో సరిపెట్టుకుందామనుకున్నా.. చాలీచాలనన్ని నీటిని వదులుతూ వాటర్‌వర్క్స్ అధికారులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 6 నెలల కిందటి వరకు తాగునీటి కొరత లేకుండా పుష్కలంగా తాగునీరు ఉండేవని, కొత్త ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి తాగునీటికి కటకటగా మారిందంటున్నారు. కాలనీ చుట్టు పక్కల ఉన్న అపార్ట్‌మెంట్లు, స్విమ్మింగ్‌పూల్‌లు, కమర్షియల్ అవసరాలకు వాటర్ ట్యాంక్‌లతో సరఫరా చేస్తున్న వాటర్ బోర్డు అధికారులు, తాగేందుకు నీళ్లడిగితే పైనుంచి రావట్లేదంటూ తప్పించుకుంటున్నారు. ఒక వైపు ముఖ్యమంత్రి, మంత్రులు పుష్కలంగా నీళ్లున్నాయంటున్నారు. మరో వైపు నీళ్లు లేవంటూ అధికారులు భిన్న వాదనను వినిపిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాటర్ బోర్డు అధికారులు ప్రేమ్‌నగర్ కాలనీపై దయ తలిచి తాగునీటి సరఫరాను యధావిధిగా కొనసాగించేలా చూడాలంటూ వేడుకుంటున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కుత్బుల్లాపూర్, జూన్ 28:కుత్బుల్లాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రవీందర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ పద్మానగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1 గంటల నుంచి 1.30 గంటల వరకు పద్మానగర్ ఫేస్–2, పద్మానగర్ రింగ్‌రోడ్, బాపునగర్, శ్రీరామ్ నగర్, 11కేవీ మాణిక్యనగర్ ఫీడర్ పరిధిలో వాణినగర్, ఇంద్రసింగ్‌నగర్, అగ్రోస్, కాకతీయనగర్, సుదర్శన్‌రెడ్డినగర్ ప్రాంతాల్లో కరెంటు సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

బీఈడీ పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 28: ఓయూ పరిధిలోని బీఈడీ కోర్సు పరీక్షా ఫీజు ను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఈ కోర్సు నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షా ఫీజును వచ్చే నెల 22 లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుంతో 25 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను ఆగస్టు, సెప్టెంబర్‌లో నిర్వహించనున్నట్లు తె లిపారు. పరీక్షా తేదీల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

ఎంసీఏ పరీక్షా ఫలితాలు విడుదల

ఓయూ పరిధిలోని ఎంసీఏ కోర్సు పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. ఎంసీఏ (సీబీసీఎస్) (రెండేండ్ల కోర్సు) సెమిస్టర్, ఎంసీఏ (సీడీఈ) (సీబీసీఎస్) రెండో సెమిస్టర్ పరీక్షా ఫలితాలను విడుదల చేశామని చెప్పారు. ఫలితాల కోసం www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ కొరడా

జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అక్రమంగా వెలిసిన నిర్మాణాలు కూల్చివేస్తున్న సిబ్బంది

నిర్మాణాలను కూల్చివేస్తున్న దృశ్యం

మాదాపూర్, జూన్ 28:శేరిలింగంపల్లి చందానగర్ సర్కిల్ పరిధిలోని మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో అక్రమంగా వెలిసిన నిర్మాణాలపై జీహెచ్ఎంసీ అధికారులు ఉక్కుపాదం మోపారు. అక్రమంగా వెలిసిన నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకొని కూల్చివేతలు చేపడుతున్నారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ వంశీ కృష్ణ ఆధ్వర్యంలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలపై చర్యలు తీసుకోగా.. గత వారం రోజుల కిందట రెండు అక్రమ నిర్మాణాలను కూల్చివేయగా.. జోనల్ కమిషనర్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన ఉపేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం తాజాగా మరో మూడు అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం జరిగింది. అక్రమంగా చేపట్టిన నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని, నిర్మాణదారులకు గతంలో నోటీసులు జారీ చేసినప్పటికి వైఖరి మార్చుకోకపోవడంతో కూల్చివేతలు చేస్తున్నట్లు చందానగర్ సర్కిల్ ఏసీపీ రాజ్‌కుమార్ చెప్పారు. అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బహదూర్‌పల్లిలో ..

దుండిగల్, జూన్ 28:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, బహదూర్‌పల్లిలో అనుమతులు లేకుండా నిర్మించిన పలు అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు శుక్రవారం కూల్చివేశారు. బహదూర్‌పల్లిలోని సర్వే నంబర్ 128,131లలో మున్సిపాలిటీ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా వెలసిన నిర్మాణాలపై ఫిర్యాదులు రావడంతో జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాలతో మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరావు, టౌన్‌ప్లానింగ్ అధికారి సంజన సిబ్బందితో కలిసి కూల్చివేశారు. జేసీబీలు, బ్రేకర్ల సాయంతో నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణరావు మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా ఎవరు నిర్మాణాలు చేపట్టినా సహించేది లేదన్నారు.

కుత్బుల్లాపూర్‌లో...

కుత్బుల్లాపూర్, జూన్ 28 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ సర్వే నంబర్ 25/2లో ప్రభుత్వ స్థలంలో వెలసిన అక్రమ నిర్మాణాన్ని శుక్రవారం కుత్బుల్లాపూర మండల రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. ప్రభుత్వ స్థలంపై కోర్టులో వివాదం చోటు చేసుకుంటుండగా కోర్టు నిభంధనలకు విరుద్ధంగా సదరు వ్యక్తి నిర్మాణం చేపట్టడం ద్వారా రెవెన్యూ అధికారులకు వచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం మధ్యాహ్నం పోలీసుల సహకారంతో సంఘటన స్థలానికి వెళ్లి కూల్చివేశారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఆయా డివిజన్ల పరిధిలో సంక్షేమ సంఘాల ప్రతినిధులు శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను పేట్‌బషీరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు వినతిపత్రాలు అందించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. *– కుత్బుల్లాపూర్,జూన్ 28*

శ్రీతిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి వారిని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు శుక్రవారం కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో దుండిగల్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుంకరి క్రిష్ణవేణి, కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ దంపతులు ఉన్నారు. *– దుండిగల్, జూన్ 28*

కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్ శ్మశానవాటిక అభివృద్ధికి అవసరమైన పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానికులతో కలిసి అంజయ్యనగర్‌లో పర్యటించి, కాలనీలోని పెండింగ్ పనులు, శ్మశాన వాటికలో చేపట్టాల్సిన పనులను పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. *– కొండాపూర్, జూన్ 28*

రోడ్లపై వర్షం నీరు నిల్వకుండా చర్యలు

రోడ్డుపై వర్షంనీరు నిలబడకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడలో రోడ్డుపై వర్షంనీరు నిలుస్తుందని స్థానికుల ఫిర్యాదు మేరకు శుక్రవారం జలమండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాలనీలోని లోతట్టు ప్రాంతాలలో వర్షంనీరు రోడ్డుపై నిలువకుండా చర్యలు తీసుకోవాలని, నీరు నిలిచే చోట క్యాచ్‌ఫిట్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ అనిల్‌కుమార్, స్థానిక నేతలు సత్తిరెడ్డి, మల్లారెడ్డి, సభాపతిరెడ్డి, సుధాకర్ తదితరులు ఉన్నారు. *– కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 28*

జోనల్ మేనేజర్ మాధవి బదిలీ

జోనల్ మేనేజర్ బెల్లంకొండ మాధవిని సన్మానిస్తున్న ఐలా కమిషనర్లు, సిబ్బంది

జీడిమెట్ల, జూన్ 28: టీజీ ఐఐసీ మేడ్చల్ –సిద్దిపేట జోనల్ మేనేజర్‌గా 8 ఏండ్లుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సందర్భంగా బెల్లంకొండ మాధవిని ఐలా కమిషనర్లు, సిబ్బంది శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. శుక్రవారం జీడిమెట్ల పారిశ్రామిక వాడలో ఉన్న శుభం హోటల్‌లో ఆమెకు వీడ్కోల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ.. ఎనిమిదేండ్లుగా జోనల్ మేనేజర్‌గా విధులు నిర్వహించడం సంతృప్తినిచ్చిందన్నారు. సహకరించిన ఐలా కమిషనర్లు, సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐలా కమిషనర్లు నజీర్ అహ్మద్, విజయ, తుల్చా నాయక్, వీరస్వామి, డీజెడ్ఎం ఎలక్ట్రికల్ శిల్ప, డీజెడ్ఎంలు ఉమామహేశ్వర్, అంజయ్య, మేనేజర్లు పురేందర్, నరహరితోపాటు టీజీఐఐసీ సిబ్బంది, ఐలా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జోనల్ మేనేజర్ బెల్లంకొండ మాధవి వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఐలా కమిషనర్లు, సిబ్బంది, తదితరులు

టీజీఐఐసీ జోనల్ మేనేజర్‌గా అనురాధ

టీజీ ఐఐసీ మేడ్చల్ –సిద్దిపేట నూతన జోనల్ మేనేజర్‌గా మండే అనురాధ శుక్రవారం సాయంత్రం జీడిమెట్ల పారిశ్రామిక వాడలో ఉన్న జోనల్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. గత ఎనిమిదేండ్లుగా విధులు నిర్వహించిన జోనల్ మేనేజర్ మాధవి టీజీ ఐఐసీ ప్రధాన కార్యాలయానికి జనరల్ మేనేజర్‌గా బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో టీజీ ఐఐసీ పటాన్ చెరు జోనల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న మండే అనురాధ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమెకు ఐలా కమిషనర్లు, సిబ్బంది శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

CAUTION NOTICE

The general public and financial institutions are informed through this notice that my client G.K. Srinivas S/o G.L. Krishna, A/A 52 yrs., Occ.: Service R/o 2-2-23/26, SBH colony, St.No.1, Bagh Amberpet, Hyd.-13, being the owner and possessor of all that plot No. 91 admg., 290 sq.yds., in Sy.Nos. 25/1, 25/1/KA, KKH, GA, AHA, I, DA AND A (Part), situated at Pet Basheerabad, Quthbullapur (M), Medchal Malkajgiri Dist., and bounded by: North: Plot No. 90; South: Plot No. 92; East: 40' Road and, West: Plot No. 40' road and reported that the original link sale deed Doct., No. 2275/2015, dt. 29-3- 2015 of SRO., Quthbullapur was misplaced/lost. All are cautioned not to transact with the said property and if done so, it's at your risk and deemed illegal, void and not binding on my client and are called upon to hand over the document if found to my client or me.

Sd/- **K. DHANPAL REDDY,**
Advocate
Flat No: 101, Ganga Towers, A.B. colony, Asmangadh, Malakpet, Hyderabad - 36.
(M): 9848712532.